



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 248

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 10 ఫిబ్రవరి 2024


## ప్రత్యేక హోదా సహా ఇతర హామీలు అమలు చేయాలి

- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలి
- ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ తో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి భేటీ
- ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం జగన్
- పార్లమెంటులోని ప్రధాని కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ
- దాదాపు గంటన్నర పాటు సాగిన సమావేశం
- అనంతరం నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం జగన్







**అమరావతి,కలంకౌంటర్ :** ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోడీ తో భేటీ అయ్యారు. ప్రధానికి శాలువా కప్పి సత్కరించారు. ఆయనకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ప్రధానితో సీఎం జగన్ సమావేశం దాదాపు గంటన్నర పాటు సాగింది. విభజన హామీలు, ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధులు, తాజా రాజకీయ పరిణామాల గురించి సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోడీ తో చర్చించినట్టు తెలుస్తోంది. ఈ సమావేశానికి పార్లమెంటులోని ప్రధాని కార్యాలయం వేదికగా నిలిచింది. ప్రధానితో సమావేశం అనంతరం సీఎం జగన్ పార్లమెంటులోని ఆర్థిక శాఖ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ బకాయిల గురించి చర్చించారు. పార్లమెంటులోని ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్‌లో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలి విడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈ రెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదరుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. అయితే పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్‌లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని సీఎం కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని సీఎం కోరారు. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయన్న సీఎం రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని, విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం %--% కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలని సీఎం కోరారు. కడప%--% పులివెందుల%--% ముదిగుబ్బ %--% సత్యసాయి ప్రశాంతి నిలయం%--% హిందూపూర్ కొత్త రైల్వే లైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరిన సీఎం. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందని సీఎం చెప్పారు. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని ప్రధానిని ముఖ్యమంత్రి కోరారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో శాసనసభలో హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

**తెలంగాణ, కలంకౌంటర్ :** "ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి పీవీ, పీవీ నరసింహారావు కి భారత రత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. ఆలస్యమైనా వారికి ఈ గౌరవం దక్కడం గర్వకారణం. నా తరపున, సభ తరపున, తెలంగాణ ప్రజల తరపున వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు. ఇది మనందరికీ గర్వకారణం" : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## ఏపీకి మోడీ తీరని అన్యాయం

- విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి పోరాడా
- ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకి వాటాలు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు



**విజయవాడ,కలంకౌంటర్ :** నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఏపీకు పదేళ్ల ప్రత్యేక హోదా ఇస్తామన్నారని, ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. మోదీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోడీని ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని, కానీ ఈడీ, ఇన్ కంటాక్స్, నరేంద్ర మోడీ దృష్టిలో ఏపీ క్లీన్‌గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోదీ అంగీకరించరని దెప్పి పొడిచారు. నరేంద్ర మోడీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా.? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు. పొత్తులతో ఎన్నికలకు వెళ్లిన పార్టీల్లో నితీష్ కుమార్ తర్వాత ఆ రికార్డ్ చంద్రబాబుకే దక్కుతుందంటూ వ్యాఖ్యానించారు కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు సభకు వెళ్తుంటే రాహుల్ కాన్వాయ్‌పై చంద్రబాబు రాళ్లు, కోడిగుడ్లు విసిరించాడని, తిరుపతిలో అమిత్ షా పై రాళ్లేయించాడని కేవీపీ గుర్తు చేశారు. రాజకీయ చతురుడని చంద్రబాబు తనకి తానే అనుకుంటాడు. అపవిత్ర రాజకీయంలో చంద్రబాబు రికార్డు ఎవరూ బద్దలు కొట్టలేరు. 2019లో చంద్రబాబు దేనికోసం పోరాడారు. ఏపీ భవన్‌లో ధర్మపోరాట దీక్ష ఏయే ప్రయోజనాలను ఆశించి చేశారు. ప్రత్యేకహోదా ఎందుకు వద్దన్నారు..ప్యాకేజీ ఎందుకు ముద్దన్నారు. స్వీట్లు పంచి.. పండుగ చేసుకుని ఏం సాధించారని కేవీపీ ప్రశ్నించారు. మోడీ కుటుంబ విషయాల గురించి ప్రస్తావించిన వ్యక్తి చంద్రబాబు. అందుకే చంద్రబాబుకు మోడీ కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. తాను కలవకుండా అమిత్ షా, నడ్డా వద్దకు పంపించారు. అభద్రతాభావం కలగగానే చంద్రబాబుకు జాతి ప్రయోజనాలు గుర్తొస్తాయి. ఢిల్లీకి ఎందుకెళ్లారో ఏపీ ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాలని కేవీపీ రామచంద్రరావు ప్రశ్నించారు.

## వచ్చే ఎన్నికల్లో మనమే గెలుస్తాం : నారా భువనేశ్వరి



**ఎన్టీఆర్ జిల్లా,కలంకౌంటర్ :** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో శుక్రవారం నారా భువనేశ్వరి పర్యటించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తదితరులు పాల్గొన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాకి విచ్చేసిన నారా భువనేశ్వరికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని తట్టుకోలేక మరణించిన నందిగామ నియోజకవర్గం కోనాయపాలెం గ్రామానికి చెందిన వనపర్తి మల్లికార్జునరావు, జగ్గయ్యపేట నియోజకవర్గం, పెను గంచిప్రోలు గ్రామానికి చెందిన అలవాల గోపయ్య, జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామానికి చెందిన కుక్కల ప్రకాశ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామానికి చెందిన గండమాల వెంకటేశ్వరరావు కుటుంబాలని పరామర్శించి కుటుంబానికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని రాష్ట్రంలో పలువురు మరణించారని, ఆ కుటుంబానికి అండగా ఉండాలని చంద్రబాబు ఆదేశించడంతో ప్రతి గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడమే కాక ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అక్కా చెల్లెళ్ళు నాకోసం ఎదురు చూస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు పెట్టి జైలు పంపించారని, చంద్రబాబు జైల్లో ఉన్నా రాష్ట్రంలో ప్రజల గురించి ఆలోచించారని, మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టడం జరిగిందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు జైలుకి వెళ్ళిన బాధతో చాలామంది మృతి చెందారని, చంద్రబాబుకి ఊపిరి, ప్రాణం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలని భువనేశ్వరి అన్నారు. ఇంకా 160 కుటుంబాల్ని పరామర్శించాలని, 70 రోజుల్లో కురుక్షేత్రాన్ని ఎదుర్కొంటున్నాం. మనమే గెలుస్తాం అన్నారు.

## రామాయపట్నం పోర్టు నిర్వాసితుల కోసం నిరాహార దీక్షకు దిగుతా..

- అధికార పార్టీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి
- హామీలు నెరవేర్చటంలో అధికారుల నిర్లక్ష్యం
- మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటా





**కందుకూరు,కలంకౌంటర్ :** రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు రెండు రోజుల్లో అధికారులు పరిహారం అందించకపోతే సోమవారం నుండి నిరాహారదీక్షకు దిగుతానని అధికార పార్టీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పోర్టు అధికారులను హెచ్చరించారు. గత ఐదు రోజుల నుంచి రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామమైన కర్లపాలెం గ్రామ ప్రజలు తమకు పోర్టు వారు ఇవ్వాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇంతవరకు ఇవ్వలేదని రామాయపట్నం పోర్టు వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ ధర్నాకు గురువారం స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సంఘీభావం తెలిపి, కోర్టు అధికారులను నిలదీశారు .శుక్రవారం మధ్యాహ్నం నుంచి కర్లపాలెం గ్రామ ప్రజలు చేస్తున్న ధర్నాలో శాసనసభ్యులు మహీధర్ రెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల్లో పోర్టు నిర్వాసితులకు గతంలో చెప్పిన విధంగా ప్యాకేజీ ఇవ్వకపోతే తాను నిరాహార దీక్షకు దిగుతానని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పోర్టు అధికారులను హెచ్చరించారు. పోర్టు నిర్మాణం చేపట్టేటప్పుడు పోర్టు నిర్వాసితుల న్యాయమైన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని ఎమ్మెల్యే పోర్టు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్లపాలెం ప్రజలకు పోర్టు నిర్మాణ సమయంలో పోర్టు వారు చెప్పిన విధంగా తాను హామీ ఇచ్చారని, పోర్టు వారు హామీని నెరవేర్చకపోతే తాను బాధ్యుణ్ణి అవుతానని అన్నారు. మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ తాను అండగా ఉండిఎందాకైనా పోరాడుతానని ఎమ్మెల్యే అన్నారు. వారికి చెప్పిన విధంగా వెంటనే రెండు రోజుల్లో పూర్తి అధికారులు స్పందించి వారికి ఇవ్వవలసిన ప్యాకేజీని ఇవ్వవలసిందిగా పోర్టు వారికి తెలిపారు. తాను గత కొన్ని నెలలుగా పోర్టు వారిని హెచ్చరిస్తున్నా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పోర్టు వారు స్పందించకపోతే సోమవారం నుంచి తాను నిరాహార దీక్షలో కూర్చుంటానని పోర్టు వారిని హెచ్చరించారు. కర్లపాలెం ప్రజలకు నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున సంఘీభావం తెలపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# పర్యావరణంతో ముడిపడిన ప్రజారోగ్యం

● మానవ, జంతు ఆరోగ్యం, పర్యావరణం పరస్పర అనుసంధానం అవసరం ● ఒన్ హెల్త్ కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఈ సవాళ్లను ఎదుర్కోవచ్చు

● వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు

**విజయవాడ,కలంకౌంటర్ :** పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం ముడిపడి వుందని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలోని ఓ హోటల్లో నిర్వహించిన “మల్టీ స్టేక్ హోల్డర్స్ సెన్సిటైజేషన్ వర్క్ షాప్ ఫర్ ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ వర్క్ షాప్” లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన కీలక ప్రసంగాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ షాప్ కు హాజరైన వారి ఆలోచనా విధానాలు, నైపుణ్యాల కలయిక, సహకార, బహుళ రంగాల విధానం ద్వారా మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. సమాజ ఆరోగ్యం యొక్క ప్రాథమిక సూత్రాలను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఈ విధానం మానవ, జంతువు ఆరోగ్యం పర్యావం-ణం యొక్క పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెబుతోందన్నారు. విభాగాలు, ఆయా రంగాలలో సమన్వయంతో కూడిన చర్య యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు. ఒన్ హెల్త్ని అవగాహన చేసుకోవటం ద్వారా, మన జనాభా యొక్క ఆరోగ్యం మన పర్యావరణ వ్యవస్థలు, వాటిలో నివసించే జంతువుల శ్రేయస్సుతో ముడిపడి ఉందన్న విషయం మనకు అర్ధమవుతుందన్నారు. అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ కూడా సాంప్రదాయ సరిహద్దులను దాటి అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. జంతు సంబంధిత వ్యాధుల నుండి యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ వరకు పర్యావరణ కాలుష్యం నుండి ఆహార భద్రత వరకూ మన సవాళ్ల పరిధి చాలా విస్తృతమైనదని ఆయన స్పష్టం చేశారు. ఒన్ హెల్త్ ద్వారా ఈ సవాళ్లను అర్థం చేసుకోవడం, పరిష్కరించడం ద్వారా, నివారణ, గుర్తించడం మరియు ప్రతిస్పందన కోసం మరింత ప్రభావవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. సహకారం, సమన్వయం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి జూనోసిస్ కమిటీలను ఏర్పాటు చేయడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, పశుసంవర్ధక, పర్యావరణం, వాతావరణ మార్పులు, అటవీ, వన్య ప్రాణులు, మత్స్య మరియు ఆక్వాకల్చర్, పంచాయతీ రాజ్, మున్సిపల్ కార్పొరేషన్తో సహా కీలక శాఖల ప్రతినిధులతో కూడిన ఈ కమిటీలు ఒన్ హెల్త్ విధానానికి మూల స్తంభంగా పనిచేస్తాయన్నారు. విభిన్న దృక్కోణాలు, నైపుణ్యాన్ని ఒకచోట చేర్చడం ద్వారా, విస్తరిస్తున్న ఆరోగ్య ప్రమాదాలను బాగా గుర్తించగలమని, నివారణా విధానాలకు ప్రాధాన్యతనిచ్చి వాటిని పరిష్కరించుకోగలమని అన్నారు. ఆరోగ్య ప్రమాదాల యొక్క డైనమిక్ స్వభావం చురుకైన, అనుకూల ప్రతిస్పందనను కోరుతుందని ఆయన గుర్తు చేశారు. ఇటీవలి కాలంలో నిపా వైరస్, గ్లాండర్స్ వంటి జంతు సంబంధిత వ్యాధుల వ్యాప్తి, ఇతర ఆరోగ్య ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండటం, ప్రతిస్పందించడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తోందన్నారు. కేంద్ర ఆరోగ్య %ఒ% కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క సిఫార్సులను ప్రభావితం చేయడం ద్వారా, తమ ప్రాధాన్యతలను నిరంతరం తిరిగి అంచనా వేయడం ద్వారా, తమ ప్రతిస్పందన ప్రయత్నాలు బలంగా, ప్రభావవంతంగా ఉన్నాయనే విషయాన్ని తాము నిర్ధారించుకోగలుగుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ కేవలం డాక్యుమెంట్ మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది పరిస్థితిని మరింత మెరుగుపర్చటానికి తమ సమూహాల శ్రేయస్సును మెరుగుపరచడానికి ఒక బ్లూప్రింట్ గా ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. సహకారాన్ని పెంపొందించడం, అవగాహనను పంచుకోవడం మరియు ఆయా రంగాలలో వనరులను పెంచుకోవడం ద్వారా, ఆరోగ్య ప్రమాదాలను సమర్థవంతంగా నిరోధించడం, గుర్తించడం, ప్రతిస్పందించడం వంటి తమ సామర్థ్యాన్ని తాము మరింత బలోపేతం చేసుకుంటామని చెప్పారు. ఒన్ హెల్త్ పట్ల తమ నిబద్ధత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ముఖ్యంగా గోల్ 3 (మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు) మరియు గోల్ 15 (లైఫ్ ఆన్ ల్యాండ్)తో సన్నిహితంగా ఉంటుంది. మన పర్యావరణ వ్యవస్థల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యతను మెరుగుపరచుకోవడం ద్వారా, తాము ఈ క్లిష్టమైన లక్ష్యాల దిశగా పురోగతిని సాధించగలమని భావిస్తున్నామన్నారు. ఈ ఒన్ హెల్త్ జర్నీని ప్రారంభించేటప్పుడు సహకారం మరియు ఆవిష్కరణల స్ఫూర్తిని అందరూ స్వీకరించాలని పిలుపునిచ్చారు. విభాగాలు మరియు రంగాలలో చేయి చేయి కలిపి పనిచేయడం ద్వారా, అత్యంత భయంకరమైన ఆరోగ్య సవాళ్లను కూడా మనం అధిగమించగలమని, అందరికీ ఆరోగ్యకరమైన, మరింత దృఢమైన భవిష్యత్తును నిర్మించగలమని వివరించారు.

**సంక్లిష్టమైన సవాళ్ల పరిష్కారానికి సహకారం అవసరం : ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె. నివాస్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె. నివాస్ మాట్లాడుతూ ఈ రోజు జరుగుతున్న ఈ సమావేశం మానవులు, జంతువులు, మొక్కలు, పర్యావరణం మధ్య



సరిహద్దులను అధిగమించే సంక్లిష్ట ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో సహకారం, పారదర్శకత, భాగస్వామ్య బాధ్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందన్నారు. ఒన్ హెల్త్ అనేది ఒక భావన మాత్రమే కాదుబీ నేటి ఇంటర్కనెక్ట్ ప్రపంచంలో ఇది చాలా అవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఇది మానవులు, జంతువులు, పర్యావరణ ఆరోగ్యం మధ్య సంక్లిష్టమైన పరస్పర ఆధారితాలను గుర్తిస్తుందన్నారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజెస్ కంట్రోల్ విశ్లేషణ ద్వారా హైలైట్ చేయబడినట్లుగా, ఉద్భవిస్తున్న మరియు తిరిగి ఉద్భవిస్తున్న అంటు వ్యాధులలో గణనీయమైన భాగం జూనోటిక్ స్వభావం కలిగి ఉంటుంది. కోవిడ్-19, రేబీస్, బ్రూసెల్లోసిస్ మరియు నిపా వంటి ప్రధాన జూనోటిక్ వ్యాధులు ప్రజారోగ్యానికి తీవ్రమైన సవాళ్ళను విసురుతున్నాయన్నారు. దీంతోపాటు మన రాష్ట్రం ఏవియన్ ఇన్ఫ్లుఎంజా, ట్రిపనోసోమియాసిస్ మరియు క్రిమియన్ కాంగో హెమరేజిక్ ఫీవర్ వంటి ఇతర ఉద్భవిస్తున్న ముప్పులను కూడా ఎదుర్కొంటోందని వివరించారు. ఈ సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి జూనోసిస్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీలు వ్యాధి నివారణ, నియంత్రణ ప్రయత్నాలలో ఇంటర్-సెక్టోరల్ కోఆర్డినేషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ వివిధ లైన్ విభాగాల నుండి ప్రతినిధులను కలిగి ఉంటాయన్నారు. ఒన్ హెల్త్ ఫ్రేమ్వర్క్ కింద మన రాష్ట్రంలో కొనసాగుతున్న కార్యక్రమాలతో పాటు ఎఎంఆర్ నిఘా విస్తరించటంతోపాటు ఇంటర్సెక్టోరల్ సహకారం కోసం ప్రాంతీయ సమన్వయం ఏర్పాటు చేశామన్నారు. తిరుపతిలోని స్విమ్స్ ఇంటర్సెక్టోరల్ కోఆర్డినేషన్ కోసం ప్రాంతీయ సమన్వయకర్తగా గుర్తించబడిందని చెప్పారు. ఎఎంఆర్ నిఘాపై ఇండో-డచ్ పైలట్ ప్రాజెక్ట్ కింద కృష్ణా జిల్లాలో పురోగతిలో ఉన్న ప్రాజెక్ట్లో మైక్రోబయాలజీ విభాగం, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, విజయవాడ మరియు వెటర్నరీ మైక్రోబయాలజీ విభాగం, ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ వంటి సంస్థలు ఉన్నాయన్నారు. అలాగే రాబిస్ నిర్ధారణ ప్రయోగశాలల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో, తిరుపతి స్విమ్స్, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ, విశాఖపట్నం ఆంధ్ర వైద్య కళాశాలతో పాటు, గన్నవరంలోని ఎన్టిఆర్ పశువైద్య కళాశాలల్లో ఈ ప్రయోగశాలలు ఏర్పాటు కానున్నాయన్నారు. అదే విధంగా ఎన్ఆర్సిపి కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రులలో జంతు కాటు క్లినిక్ల ప్రారంభించి విస్తరిస్తున్నామని చెప్పారు. అనేక అంశాలలో తాము గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ, ఇంకా అనేక సవాళ్లు మిగిలి ఉన్నాయన్నారు. విదేశాలలో జంతువులలో కనుగొనబడిన సార్స్ కోవిడ్ 2 లోని ఇటీవలి మార్పులు అంటు వ్యాధుల యొక్క అభివృద్ధి చెందుతున్న స్వభావాన్ని మన కళ్ళకు కడుతున్నాయన్నారు. అయినప్పటికీ, ఒన్ హెల్త్ ప్రణాళికతో తమ నిఘా మరియు ప్రతిస్పందన విధానాలను పటిష్టం చేసుకునే అవకాశాన్ని కూడా ప్రపంచ దేశాలు పరిశీలిస్తున్నాయని నివాస్ వివరించారు. ఒన్ హెల్త్ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ డి మోహన్ కృష్ణ, పశు సంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ పి సత్యకుమారి, అటవీశాఖ ఉన్నతాధికారులు డాక్టర్ నందినీ సలారియా ఐఎఫ్ ఎస్ , సెల్వం ఐఎఫ్ ఎస్ , యుఎస్ ఎఐడి ఇండియా అడ్వయిజర్ విజయ్ పాల్రాజ్ , కేంద్ర ప్రభుత్వ సెంటర్ ఫర్ ఒన్ హెల్త్ (ఎన్ సిడిసి) జేడీ డాక్టర్ సిమ్మీ తివారీ , డైరెక్టర్ హెల్త్ డాక్టర్ పద్మావతి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల వివిధ విభాగాల అధికారులు , నిపుణులు ఈ వర్క్ షాపులో పాల్గొన్నారు.

# న్యాయవాదుల నిరసన




**మచిలీపట్నం లీగల్,కలంకౌంటర్ :** నూతన భూ హక్కు చట్టం రద్దు చేయాలని న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.

# దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన మోపిదేవి దేవస్థానం ఉద్యోగులు...



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకి కృతజ్ఞతలు తెలియజేసిన మోపిదేవి దేవస్థానం ఉద్యోగుల . పదవి విరమణ వయసు 60 ఏళ్ల నుండి 62 ఏళ్లకు పెంచినందుకుగాను మంత్రి గారికి దేవస్థానం అటెండర్ మోపిదేవి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు.

# పి వి కి భారత రత్న ప్రకటన పట్ల హర్షం




**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మన ఏకైక తొలి తెలుగు ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ఇవ్వడం హర్షించదగిన విషయం. ప్రధానిగా స్వర్గీయ పీవీ నరసింహారావు చేసిన ఆర్థిక సంస్కరణలు నేటికీ మన భారతదేశంలో కొనసాగుతున్నాయి. తెలుగు ప్రధాని పివి నరసింహారావు భారతరత్న ప్రకటించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి పలువురు న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మన తెలుగు ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు న్యాయవాదుల సంఘం హాలు నందు స్వర్గీయ పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి, స్వర్గీయ పీవీకి భారతరత్న వచ్చిన సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి, కె.రఘురాం, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, న్యాయవాదులు, జీవీఎల్ నరసింహారావు, పుప్పాల ప్రసాద్, సూరిబాబు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, వెంకటేశ్వరరావు, రాజ్ గురు, బొల్లా రాంబాబు, సమ్మెట శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడు కి సన్మానం



**ఎన్ టి ఆర్ జిల్లా,కలంకౌంటర్ :** సంఘ భవన స్థల సేకరణ లో భాగంగాసందర్శిస్తున్నఎన్ టి ఆర్ జిల్లా అధ్యక్షుడు బొగ్గవరపు వెంకటారాజారావు ని కొండపల్లి లో ప్రముఖ వ్యాపార వేత్త మరియు ధన చక్ర బాంక్ అధినేత గుడిపాటి హరికృష్ణ సన్మానిస్తున్న దృశ్యం.

# గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ముస్తఫా

● ముస్తఫా అసమర్ధతను చీదరించుకుంటున్న నియోజకవర్గ ప్రజలు

● ఒక్క అవకాశం ఇస్తే ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా ● జనసేన నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్

**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు రెండు పర్యాయాలు ముస్తఫాకు శాసనసభ్యుడిగా అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసాడని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ విమర్శించారు. ఒకటవ డివిజన్ అధ్యక్షుడు పవన్ ఆధ్వర్యంలో జరిగిన వాసవి నగర్ లో జనంలోకి జనసేన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముస్తఫా పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. తన వ్యక్తిగత వ్యాపారాలు , బంధువుల మాదక ద్రవ్యాల సరఫరాపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ సమగ్రాభివృద్ధిపై లేదని దుయ్యబట్టారు. ముస్తఫా కమల్ హాసన్ ను మించి నటిస్తాడని ఎద్దేవా చేశారు. ముస్తఫా అసమర్ధతను ప్రజలు గ్రహించారని , తనకు ఓటమి తప్పదన్న ఉద్దేశంతో తన కూతురుని రంగంలోకి దించారని విమర్శలు గుప్పించారు. జిల్లాలోనే అభివృద్ధి లో వెనుకబడిన తూర్పు నియోజ వర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనకొక అవకాశం ఇవ్వాలని ప్రజలను నేరేళ్ళ సురేష్ కోరారు. అనంతరం జనసేన , టీడీపీ ఉమ్మడి మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.... కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక , ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య , పాకనాటి రమాదేవి, , నగర కమిటీ సభ్యులు సూరిశెట్టి ఉదయ్, కటకం శెట్టి విజయలక్ష్మి,మీడియా కోఆర్డినేటర్ పొల్లం శెట్టి ఉదయ్ కుమార్, పులిగడ్డ గోపి, పావులూరి కోటేశ్వరావు, బండారు రవీంద్ర, నవీన్ , షేక్ బాషా , తిరుమల శెట్టి నరేష్ , ఫణి



కుమార్ శర్మ, బోడాల అశోక్ , కలగంటి త్రిపుర కుమార్, సాంబయ్య, గుండాల శ్రీనివాసరావు , మహంకాళి శ్రీనివాసరావు, అలివేలు , హరి సుందరి , మేకల సాంబ్రాజ్యం , p.వరలక్ష్మి ,వరలక్ష్మి, కాటూరి శ్రీనివాసరావు, అందే వెంకటేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు , డివిజన్ అధ్యక్షులు , పులిగడ్డ నాగేశ్వరావు, జడ సురేష్, మాదాస్ శేఖర్, దాసరి వెంకటేశ్వరరావు, అంబటి శివకుమార్, వెజ్ రాజేష్ కన్నా, సుజాత,జనసైనికులు, నాదెండ్ల రాము, మిద్దె నాగరాజు ,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు 1వ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీ జెబి ఖాన్ గారు, తదితరులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి జగన్ భేటీ, ఆంధ్రప్రదేశ్ సంక్షేమం, అభివృద్ధి మాత్రమే ధ్యేయంగా సాగిన చర్చలు.

**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** పోలవరం ప్రాజెక్టు కోసం పెండింగ్లో ఉన్న రూ. 17, 144 కోట్లు నిధులు జమ చేయాలని కోరారు. ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకున్నా.. సీఎం జగన్ టార్గెట్ ఏపీ అభివృద్ధి, సంక్షేమం మాత్రమే ప్రధాని మోదితో సీఎం చర్చించిన ముఖ్య అంశాలు ఇవే: 1. పోలవరం ప్రాజెక్టులో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలివిడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈరెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని కోరిన ముఖ్యమంత్రి. 2. అయితే పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని కోరిన ముఖ్యమంత్రి. 3. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని కోరిన సీఎం. 4. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరిన సీఎం. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయన్న సీఎం. 5. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామం.

# ఘనంగా పురంధర దాసు ఆరాధనోత్సవం



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** స్థానిక గొడుగుపేట ఉత్తరాది మఠం శ్రీ లక్ష్మీ సమేత అనంత పద్మనాభ స్వామి సన్నిధిలో పురంధరదాసు ఆరాధన మహోత్సవం ఘనంగా జరిగింది. పుష్య బహుళ అమావాస్యను పురస్కరించుకుని అనంత పద్మనాభ భజన మండలి, సౌరభ దాస సాహిత్య విద్యాలయం సభ్యులు దాస కీర్తనల ఆలాపన, భజన నిర్వహించారు. అనంతరం పురంధర దాసు జీవిత విశేషాలను వివరించారు.



**మచిలీపట్నం లో శుక్రవారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ని మర్యాదపూర్వకంగాకలిసిన ఏ ఎస్పీ (అడ్మిన్ ) జీ వెంకటేశ్వర రావు.**

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి పరామర్శ





**ఎన్టీఆర్ జిల్లా,కలంకౌంటర్ :** దివంగత మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ, టీడీపీ నేత జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు సోదరుడు దేవినేని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి నివాళులర్పించారు. శుక్రవారం కంచికచర్ల లోని వారి స్వగృహానికి విచ్చేసిన నారా భువనేశ్వరి చంద్రశేఖర్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం చంద్రశేఖర్ సతీమణి పల్లవి, కుమారుడు సూర్య ప్రదీత్, కుమార్తె సిరిచందన లను ఓదార్చారు. దేవినేని ఉమా తల్లి సీతమ్మ ని ఉమా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, కేశినేని ఫౌండేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని), మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, మైలవరం నందిగామ నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ విధానాలతో రైతులు ధీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అవేదన



**తిరువూరు,కలంకౌంటర్ :** వ్యవసాయం అంటే దండగని రైతుల అనుకునే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వ పాలన ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు అన్నారు. ఈనెల 16న జరనున్న గ్రామీణ పారిశ్రామిక బంద్ ను విజయవంతం చేసేందుకు అఖిల పక్ష ప్రజా సంఘాల అద్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది. మోడీ ప్రభుత్వ విధానాలతో రైతులు ధీన స్థితిలో కొట్టుమిట్టాడుతు న్నారని అవేదన వ్యక్తం చేశారు.

# చిరంజీవికి అభినందనలు తెలిపిన గవర్నర్ తమిళిసై



**తెలంగాణ, కలంకౌంటర్ :** రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైని కలిసిన చిరంజీవి దంపతులు ఈ సందర్భంగా చిరంజీవికి అభినందనలు తెలిపిన గవర్నర్ చిరంజీవి పద్మవిభూషణ్‌కు ఎంపికైన విషయం తెలిసిందే.

# పీవీకు భారతరత్న రావడంపై.. కుమార్తె వాణీదేవి స్పందన..



**హైదరాబాద్,కలంకౌంటర్ :** భారతమ్మ బంగారు ముద్దు బిడ్డ, రాజనీతిజ్ఞుడు, బహూ బాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన మహానేత పాములపర్తి వెంకట నరసింహా రావు (పీవీ నరసింహా రావు). రూపాయి విలువ పడిపోకుండా కాపాడిన అపర మేధావి. తెలుగు బిడ్డ, తెలంగాణ ముద్దుబిడ్డ మరణానంతరం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న అవార్డు పీవీకు వరించింది. ఈ అవార్డు రావడంపై ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ వాణీదేవి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పీవీతో ఉన్న గత స్మృతులను గుర్తుకుతెచ్చుకున్నారు.

**టెక్నాలజీని ఉపయోగించటంలో పీవీ దిట్ట: వాణీదేవి**

ఆలస్యమైనా నాన్నకు భారతరత్న రావటం చాలా సంతోషంగా ఉందని వాణీదేవి అన్నారు. ఆయన అజాత శత్రువని.. అన్ని పార్టీల్లో పీవీకు మిత్రులున్నారని చెప్పారు. పీవీ ఆర్థిక సంస్కరణల వల్లే భారతదేశం ఈ స్థితిలో ఉందని చెప్పారు. ఆయన ఎక్కువగా మాట్లాడరని.. వినటం, నేర్చుకోవటం చాలా ఇష్టమన్నారు. టెక్నాలజీని ఉపయోగించటంలో పీవీ దిట్ట అని చెప్పారు. తాను చూసిన మెదటి ల్యాప్‌టాప్ నాన్నదేనని తెలిపారు. అష్టావధానం, ఫొటోగ్రాఫింగ్ అంటే పీవీకి చాలా ఇష్టమని వాణీదేవి పేర్కొన్నారు..

# అధికారం కోసం ఏ గడ్డినైనా కరిచే వ్యక్తి చంద్రబాబు - మాజీ మంత్రి పేర్ని నాని




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అధికారం కోసం ఏ గడ్డినైనా కరిచే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. చంద్రబాబు బీజేపీ పెద్దలను కలవడంపై పేర్ని నాని స్పందించారు. చంద్రబాబువి దిగజారుడు రాజకీయాలు అని విమర్శించారు. జగన్మోహనరెడ్డిని ఒక్కడిగా ఎదుర్కోలేక జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకుంటున్నారన్నారు.

# వై వి సుబ్బారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన పోతుల సునీత



**విజయవాడ, కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైస్సార్సీపీ నుండి రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ని కలిసి అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ, వైయస్ఆర్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత, పోతుల సురేష్.

# అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం...

- స్వామివారికి పసుపు కుంకాల సమర్పించిన ఈవో దంపతులు..



**సింహాచలం,కలంకౌంటర్ :** అప్పన్న ఆలయంలో జరిగే ముఖ్యమైన ఉత్సవాల్లో ఒకటైన స్వామి వారి తెప్పోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెప్పోత్సవం సందర్భంగా స్వామివారి ని శుక్రవారం వేకువ జామునే సుప్రభాత సేవతో మేల్కొల్పి పలు ఆరాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై ఉంచి బోయల సహాయంతో మేళ తాళాల నడుమ మెట్ల మార్గం గుండా కొండ దిగువకు తీసుకొని రాగా తొలిపవంచ వద్ద ఈవో సింగాల శ్రీనివాసమూర్తి దంపతులు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దేవస్థానం సిబ్బంది గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు అక్కడి నుంచి నేరుగా వరాహ పుష్కనికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం హంస వాహనంపై స్వామి తెప్పోత్సవ విహారయాత్రను పుష్కర్ ఈ మధ్యలో ఉన్న కళ్యాణ మండపంలో అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం హంస వాహనంపై బడ్డుకు చేరుకున్న పుష్కర్ణి సత్రానికి పుష్కరిని మండపంలో ఉంచే ప్రత్యేక పూజలు అనంతరం చే ప్రత్యేకంగా అలంకరించిన మనోరంజక వాహనంపై గ్రామ త్రిభుజోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం పైడితలమ్మ వారికి ఆలయాన చేరుకొని అక్కడి నుంచి పుష్కరిణి సత్రానికి చేరుకొని ప్రత్యేక పూజలు అనంతరం నేరుగా మెట్ల మారకుండా సింహగిరికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వరాహ పుష్కరణ వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచారు.









Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com